
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల నిర్వహణకు న్ని ఏర్పాట్లతో అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం నుంచి ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగపు అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్‌లో సూచనలు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6, 7, 8లు ఏ రోజుకు ఆ రోజు డిస్పోజల్ చేయడంపై ఈఆర్ఓలు దృష్టి సారించాలన్నారు. ఫోటో ఎలక్టోరల్ రోల్‌కు సంబంధించి పెండింగ్ ధరఖాస్తులన్ని పరిష్కరించాలన్నారు. ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌కు సంబంధించి ప్రతి పాదనలను వెంటనే పంపాలని ఆదేశించారు. సెక్టోరల్ అధికారులు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, వివిటి, ఆసిస్టెంట్ వ్యయ పరిశీలకుల వివరాలు ప్రతిపాదనలు పంపాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశం నిర్వహించి ఈఆర్ఓ లాగిన్‌లో ఫోటోలను ఆప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి రేట్ చార్ట్‌న ఫైనల్ చేయాలని, స్ట్రాంగ్ రూమ్స్, డిస్ట్రిబ్యూషన్, రిసప్షన్ సెంటర్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. టెలికాన్షరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి -ఎస్ఐ మధుసూదన్‌గౌడ్

**వెల్దుర్తి, డిసెంబర్21 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ నెల 30న మెదక్ కోర్టులో న్విహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆవేశాలతో గొడవలు పడి పెట్టుకున్న కేసులను లోక్ అదాలత్‌లో రాజీ మార్గం చేసుకోవాలని సూచించారు. రాజీ కావాల్సిన వారు స్థానిక పోలీస్ స్టే షన్‌ను సప్రందించాలని ఆయన సూచించారు. నేరం ఒప్పుకు న్నా జరిమానాతో సరిపోతుందని వివరించారు. ఈ జాతీయ లోక్ అదా లత్‌ను మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ సూచించారు.

# మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అమలు చేయాలి



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**-విద్యార్థి సంఘాలతో వాగ్వాదంపై జిల్లా కలెక్టర్ విచారణ**
**-ఆర్‌టిఏ,మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలిచాలని ఆదేశించిన కలెక్టర్ జీవన్‌పాటిల్**

**హుస్నాబాద్, డిసెంబరు21, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఇటీవల హుస్నాబాద్ మోడల్(ఆదర్శ)పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు వాగ్వాదం జరిగిన విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెల్లగా ఆయన గురువారం అకస్మికంగా పాఠశాలను సందర్శించారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సిబ్బంది పని తీరుపై విద్యార్థులు,ప్రిన్సిపాల్ అన్నపూర్ణను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టలేదని గ్రహించారు. వంట చేసే ఏజెన్సీ మార్కెట్‌లో దొరికే కూరగాయలే వండుతున్నామని కలెక్టర్‌కు చెప్పగా వారిపై ఆగ్రహించిన కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం పెట్టకుంటే ఏజెన్సీని మారుస్తామనని హెచ్చరించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెడితేనే పని చేయాలని లేకుంటే వెంటనే వారిని మార్చేయాలని ప్రిన్సిపాల్‌కు తెలిపారు. జరిగిన విషయంపై డిఈవో, ఎంఈవో, ప్రిన్సిపాల్‌లు విచారణ జరపాలన్నారు. పాఠశాలలను తరచూ తనిఖీలు చేస్తూ ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

**-ఆర్‌టిఏ,మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలిచాలని ఆదేశించిన కలెక్టర్ జీవన్‌పాటిల్**

రాష్ట్ర రవాణాశాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటుతో పాటు ఆర్టీఎ కార్యాలయ భవన నిర్మానాలకు సరిపడే స్థలాన్ని తహశీల్దార్ రవిందర్‌రెడ్డి పరిశీలించి అన్వేషించి పరిశీలించాలన్నారు. హుస్నాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమి విచారణ జరిపి చుట్టు ప్రహారీ గోడ పెట్టాలన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి సకల ఏర్పాట్లు



కరపత్రం విడుదల చేస్తున్న అధికారులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

సిద్దిపేట మోహినిపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 23న నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అలయ అనువవంశిక చైర్మన్ నగేష్ విష్ణు, అలయ ఈవో విశ్వనాథ శర్మ లు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర బాలయ్య ప్రాంగణంలో గురువారం అలయ కమిటీ సభ్యులతో కలిసి వారు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శన కరపత్రికను అవిష్కరించి అనంతరం వారు టౌన్ సీఐ కృష్ణరెడ్డితో కలిసి మాట్లాడారు. వైకుంఠ ద్వార దర్శనానికి ఐదు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ నుంచి వెంకటేశ్వర దేవాలయం రోడ్డులో మూడు క్యూ లైన్లను ఏర్పాటు చేయగా అందులో ఒకటి ధర్మ దర్శనం, రెండోది రూ. వంద టికెట్ దర్శనం, మూడోది డోనర్ దర్శనం లైను కేటాయించమన్నారు. అలాగే అలయం వెనుక వైపు గల వికాస తరంగిణి రోడ్‌లో విఐపి లైన్, మరోటి స్థానిక వార్డు ప్రజలు దర్శనం చేసుకోవడాకి అవకాశం కల్పించమన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్‌అండ్‌బి గెస్ట్ హౌస్, చర్చి మైదానం, హై స్కూల్ మైదానం బాలికల హై స్కూల్ మైదానాన్ని భక్తుల వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా స్వామి వారిని దర్శించుకోవడానికి సకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

# క్రిస్మస్ పండగను ఘనంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 21.ప్రభాతవార్త:**

క్రిస్టియన్స్‌లందరు క్రిస్టమస్ పండగను శాంతియుతంగా ఘనంగా జరుపుకోవాలని,ఏసుక్రీస్తు భోదనలు మానవాళి మనుగడకు ఎంతో దోహద పడతాయని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలోక్రిస్టమస్ పండగను పురస్కరించుకొని క్రిస్టియన్‌లకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్, ఆర్డీవో శ్రీనివాసులు, తహాశీల్దార్ కమలాద్రి తదితరలు పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఎమ్మెల్యే సనీతారెడ్డి చేతుల మీదుగా బట్టలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో అన్నికులాల వారి పండగలకు అన్ని వర్గాల వారికి బట్టలు



నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్టియన్‌లకు బట్టలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, జిల్లాఅదనపు కలెక్టర్ రమేశ్, అధికారులు తదితరులు

పంపిణీ కార్యక్రమం ప్రారంబించిందన్నారు. ఇందులో బాగంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడ పండగలకు బట్టల పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తుందన్నారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలో క్రిస్టమస్ పండగ సందర్భంగా క్రిస్టియన్‌లకు బట్టలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ఏ కులమైనా, ఏ మతమైనా వారివారి సాంప్రదాయాల ప్రకారం పండగలను శాంతి యుతంగా ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే సునీతిరెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో చర్చిల పాస్టర్లతో పాటు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మ న్సూర్, అశోక్‌గౌడ్,సత్యంగౌడ్,బోగ శేఖర్, నాగరాజుగౌడ్, శేక్ హుస్సెన్, క్రైస్తవ సోదరులు లక్ష్మణ్‌పాల్, హనోక్ (కడారి కృష్ణ) సర్పంచ్‌లు లావణ్య రవి, జితేందర్‌రెడ్డి, సేనాధిపతి,వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబిడ్డ జైలుపాలు

**-మామూలు వ్యక్తి సెలబ్రిటీ అయితే ఇన్ని కష్టాలా?**

**-చంచల్‌గూడ జైలులో పల్లవి ప్రశాంత్**



పల్లవి ప్రశాంత్‌ను చంచల్‌గూడ జైలుకు తరలిస్తున్న దృశ్యం

**గజ్వేల్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

బిగ్‌బాస్ షోలో విజయం సాధించి 24 గంటలు కాకముందే పల్లవి ప్రశాంత్ చంచల్‌గూడ జైలుపాలు కావడంతో కుటుంబసభ్యులు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఒక రైతుబిడ్డగా పల్లవి ప్రశాంత్ వ్యవసాయంలో తండ్రికి చేదోడు వాదోడుగా పనిచేసుకుంటూ గత రెండుమూడు సంవత్సరాల నుండి బిగ్‌బాస్ షోలోకి వెళ్ళేందుకు ప్రయత్నాలు కొనసాగించగా గత మూడు నెలల క్రితం బిగ్‌బాస్ షోలో అవకాశం వచ్చింది. 105 రోజుల పాటు బిగ్‌బాస్ షోలో ఉన్న కంటెస్టులతో పోటీపడి ఆదివారం జరిగిన బిగ్‌బాస్ ఫైనల్స్‌లో విజయం సాధించారు. అనంతరం స్టూడియో వద్ద తన అభిమానులు తోటి కంటెస్ట్ అయిన అమర్‌దీప్ వాహనంపై రాళ్ళు రువ్వడంతో పాటు కారు అద్దాలు ధ్వంసం చేయడం, అలాగే ఆర్టీసీ బస్సులపై రాళ్ళు రువ్వడంతో ఇట్టి విషయంపై ఆర్టీసీ ఎండి సజ్జనార్ బస్సులను ధ్వంసం చేసిన విషయంలో పల్లవి ప్రశాంత్‌తో పాటు మరికొందరిపై కేసు పెట్టారు. పల్లవి ప్రశాంత్ గజ్వేల్ మండలంలోని తన గ్రామం కొల్గూరుకు రావడంతో జూబ్లీహిల్స్ పోలీసులు బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో పల్లవి ప్రశాంత్‌ను అరెస్ట్ చేసి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా సామాన్య కుటుంబంలో పుట్టిన పల్లవి ప్రశాంత్ ఒక రైతు బిడ్డగా సెలబ్రిటీ కావడంతో కొంతమంది జీర్ణించుకోలేక ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కుటుంబసభ్యులు, అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూలు వ్యక్తి సెలబ్రిటీ అయితే ఇన్ని కష్టాలు ఉంటాయా అని పలువురు అనుకుంటున్నారు. రైతుబిడ్డ జైలుపాలు కావడంతో రెండు రాష్ట్రాల్లో పల్లవి ప్రశాంత్‌కు ఉన్న అభిమానులు అంతా ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనా రైతుబిడ్డను జైలుపాలు చేయడం బాధాకరమే...

### మరో 16 మంది అరెస్ట్

ప్రభుత్వ ఆస్తులపై దాడి కేసులో పల్లవి ప్రశాంత్ అరెస్ట్ అయ్యి చంచల్‌గూడ జైలుకు వెళ్ళిన విషయం తెలిసిందే. గురువారం ఇదే కేసులో మరో 16 మందిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేయగా ఇందులో నలుగురు మైనర్లు ఉండగా మిగిలిన 12 మందిని వైద్య పరీక్షల అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. నలుగురు మైనర్లను జూవైనల్ జస్టిస్ ఎదుట హాజరుపరిచినట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. మరింత లోతుగా విచారణ చేసి మరికొంత మంది నిందితులను అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

## భద్రాచల దేవస్థాన ఆహ్వాన పత్రికల అందజేత

**గజ్వేల్ టౌన్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):** భద్రాచలం దేవస్థానంలో ఈనెల 23న జరిగే ముక్కోటి ఏకాదశి కార్యక్రమ ఆహ్వాన పత్రికలను గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, గజ్వేల్ సిఐ జాన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటామన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ వాకిళ్ళు తెరుచుకొని ఉంటాయని, వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు.

## నామినేటెడ్ పోస్టులపై పావులు కదుపుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**-హైదారాబాద్‌లో గాడ్ ఫాదర్ల చుట్టూ చక్కర్లు**
**-పార్టీ అధిష్టానం ఎవరిని కరుణిస్తుందో**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ధ కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ మొదటి సారి అధికారంలోకి రావడంతో సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త జోస్ కనబడుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్నంత కాలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేకున్న పార్టీని పట్టుకొని పని చేసిన సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవులపై అశవాహులు గంపెడశాలు పెట్టుకుంటున్నారు. దశాబ్ధ కాలంగా పార్టీ కోసం పని చేసిన సీనియర్ నాయకులు నియోజకవర్గంలోని ఎఎంసి చైర్మన్లు, సుడా చైర్మన్‌పై కన్నెసి పదవులను దక్కించుకోవడానికి అశవాహులు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని 2017 డిసెంబరులో సిద్దిపేట అర్బన్ డెవలఫ్‌మెంట్ అథారటి(సుడా)ను ఏర్పాటు చేయించారు. సుడా చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి పార్టీ నాయకులు మెల్లమెల్లగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే సుడా చైర్మన్ పదవిని అశిస్తున్న సీనియర్ నాయకులు హైదారాబాద్‌లో తమ తమ గాడ్ ఫాదర్‌లను కలిసి తనకు సుడా చైర్మన్ పదవి దక్కేలా చూడాలని వేడుకుంటున్నట్లు తెలుస్తుంది. సుడా చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి హైదారాబాద్ వెళ్లి మంత్రుల చుట్టూ చక్కర్ల కొడుతున్నట్లు సమాచారం. సిద్దిపేట సూడా చైర్మన్ పదవి దక్కించుకోవడానికి పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సొప్పదండి చంద్రశేఖర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. సొప్పదండి చంద్రశేఖర్ హైదారాబాద్‌లో మకాం వేసి సుడా చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే ఎస్సీ సెల్ మాజీ డీసీసీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి సైతం సుడా చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి హైదారాబాద్‌లో చక్కర్లు కొడుతున్నట్లు తెలుస్తుంది. డాక్టర్ సూర్యచంద్రవర్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), వంగరి నాగరాజు, గోపికృష్ణ తదితరులు సుడా చైర్మన్ పదవిని అశిస్తున్నట్లు సమాచారం.

**కార్పోరేషన్ చైర్మన్ పదవుల కోసం నాయకుల అరాటం**

కాగా సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు తాడూరి శ్రీనివాస్‌గౌడ్, దరిపల్లి చంద్రం, గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి), గంప మహేందర్‌రావులు ఈ సారి ఎలాగైనా ఎదైనా రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ పదవిని దక్కించుకోవడానికి అరాటపడుతున్నట్లు తెలుస్తుంది. తాడూరి శ్రీనివాస్‌గౌడ్ రెండు పర్యాయలు సిద్దిపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడంతో పాటు పార్టీ పట్టుకొని పని చేస్తువస్తున్నారు. కాగా దరిపల్లి చంద్రం గత రెండు ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి పార్టీ టికెట్ దక్కించుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసి చివరికి నిరాశకు గురయ్యారు. 2014 టికెట్ వచ్చినట్లు వచ్చి చేజారీ పోయిన నిరాశ చెందకుండా పార్టీ కోసం పని చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన శాసనభ సాధారణ ఎన్నికల్లో సైతం టికెట్ కోసం చివరి వరకు తీవ్ర ప్రయత్నాలు చేసిన ఫలితం దక్కలేదు. దీంతో ఈసారి ఎలాగైనా రాష్ట్రస్థాయిలో కార్పోరేషన్ పదవిని దక్కించుకోవాలని పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. అలాగే మరో సీనియర్ నాయకులు మాజీ ఎఎంసి చైర్మన్, ప్రస్తుత టీపీసీసీ చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి) సైతం రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పోస్టును దక్కి ంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గంప మహేందర్‌రావు సైతం ఎదైనా నామినేటెడ్ పోస్టును దక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అశవాహుల్లో అధిష్టానం ఎవరిని కరుణిస్తుందో వేచి చూద్దాం మరి.

## మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమ ఇసుక దందా



అక్రమంగా డంప్ చేసిన ఇసుక

**బెజ్జంకి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

మండలంలో ఇసుక అక్రమ రవాణా ఇసుకాసురులకు మూడు పువ్వులు అరు కాయలుగా విరాజిల్లుతూ కాసుల వర్షం కురిపిస్తుంది. మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుంచి ట్రాక్టర్ల సహాయంతో అసుక అక్రమ రవాణాదారులు రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ గ్రామ శివారులో గల కెనాల్ కాలువ గట్టున నిర్మానుష్య ప్రదేశంలో నిల్వ చేసి ఒక్క రోజు రాత్రిపూటనే సుమారుగా అరు నుంచి పది లారీల వరకు ఇసుకను అక్రమంగా పట్టణాలకు తరలించి అందినకాడికి దండుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇంతా జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు.

**నీటి ఎద్దడి ఎర్పడుతుందని రైతుల అవేదన**


ఎలాంటి నిబంధనలు లేకుండా వాగు నుంచి ఇష్టారాజ్యంగ ఇసుకను తోడేస్తుంటే రానున్న రోజుల్లో నీటి ఎద్దడి ఎర్పడే ప్రమాదముందని వాగు చుట్టూ పక్కల ఉన్న రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగును నమ్ముకొని సుమారుగా వందల ఎకరాల మేరకు పొలాలలను సాగు చేస్తున్నామని పరిమితి లేకుండా ఇసుకను తోడేస్తుంటే బోరు బావుల్లో నీటి ఎద్దడి ఎర్పడి సాగుకు ఇబ్బంది వచ్చే అవకాశం ఉందన్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాదారుల అగడాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అద్దె భవనాలు...అంతు లేని రెవిన్యూ డివిజన్లు

**-మూడు జిల్లాలకు ఒకే ఒక్కరు**
**-శాశ్వత సిబ్బంది లేక తాత్కాలిక సిబ్బందితో పనులు**

**పాపన్నపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:**

తెలుగు రాష్ట్రాలు విడిపోయినా, ముఖ్యమంత్రులు మారినా దేవాదాయ ధర్మాదాయ శాఖలో మాత్రం మార్పు లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... ఉమ్మడి రాష్ట్రం విడిపోయి ప్రత్యేక తెలంగాణ ఏర్పాడి దశాబ్ద కాలం గడిచినా దేవుడి మాన్యాలు, ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేసే దేవాదాయ ధర్మాదాయ శాఖలో జిల్లా కార్యాలయాలు లేక అద్దె భవనాలతో తాత్కాలిక సిబ్బందితో అధికారులు చిత్తశుద్ధి ఉండే ఇట్టే అవుతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సంగారెడ్డి పట్టణంలో ఏళ్లుగా కొనసాగుతున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతూ రాష్ట్ర స్థాయితో పాటు జిల్లాల విభజన జరిగి దశాబ్దా కాలం గడుస్తొన్నా ఇప్పటికి ఉమ్మడి జిల్లాకు ఒకే అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం ఉండటమే ఇందుకు ఉదహరించవచ్చు. గత కొన్ని ఏళ్లుగా అద్దె భవనానికి చెల్లించిన మొత్తంలో ఇప్పటి వరకు జిల్లాలోనే ఒక దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వంత భవనంలోనే ఒక దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వంత భవనం నిర్మించుకునే వారు. కాని సంబంధిత అధికారుల అలసత్వమా, వైఫల్యమో నేటికీ ఉమ్మడి జిల్లాలో దేవాదాయ ధర్మాదాయ శాఖకు పక్కా భవనం (స్వంత భవనం) లేకపోవడం విడ్డూరంగా ఉందని చెప్పడం అతిశయోక్తి కాదు. దేవాలయాలకు ఓట్ల రూపాయల ఆదాయం వస్తున్నా ఆలయాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలపై దృష్టిని సారించలేకపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో 10 రెవిన్యూ డివిజన్లు ఉండగా ఒకే ఒక్క అసిస్టెంట్ కమిషనర్‌ను నియమించి మమ అనిపిస్తున్నారు. ఉన్న ఒక్కో అధికారి కార్యాలయపనులతో పాటు తమ పరిధిలో ఉన్న ఆలయాల పర్యావేక్షణ, హుండీ లెక్కింపు, నూతన నిర్మాణాలు, పునరుద్దరణ పనులు, ఆలయాల భూములు, జాతర ఉత్స వాలు, ఆలయాల ప్రభుత్వ చెల్లింపులు తదితర పనులు చేపట్ట లేకపోతున్నారు.



సంగారెడ్డిలో దశాబ్దాలుగా అద్దె భవనంలో కొనసాగుతున్న అసిస్టెంట్ కమిషర్ కార్యాలయం

**-శాశ్వతానికి సుస్తీ -తాత్కాలిక సబ్బందితో మస్తి...**

ప్రభుత్వ కార్యాలయాలలో శాశ్వత సిబ్బంది లేక పోవడంతో తాత్కాలిక సిబ్బందితోపనులు చేపడితే అక్రమాలు జరిగే అవకాశాలు అధికాంగా ఉంటాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని దేవాదాయ ధర్మాదాయ శ్రాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో ఒక దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్‌తో పాటు నలుగురు తాత్కాలిక సిబ్బందితోకార్యాలయాల పనులు గత దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. జిల్లా కార్యాలయంలో ఒక అసిస్టెంట్ కమిషనర్‌తో పాటు ఒక సీనియర్ అసిస్టెంట్, ఇక ఇన్స్‌పెక్టర్, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లు, ఒక టైపిస్టు, ఒక రికార్డ్ అసిస్టెంట్, ఒక అటెండర్‌లు ఉండాల్సి ఉండగా మూడు జిల్లాలకు ఒక అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో నలుగురు తాత్కాలిక సిబ్బందితో పనులు చేపట్టం ఆ శాఖ పనితీరుకు నిదర్శనం. ప్రతి జిల్లాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖకు కార్యాలయం ఉండాల్సిన అవసరం ఉందని, శాశ్వత అధికారులు ఉంటే కాని అభివృద్ధి సాధ్యం కాదని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

## చాపగానితండాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం దృశ్యం

**అక్కన్నపేట, డిసెంబరు21, ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలం చాపగానితండాలో గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజరు జోష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యశాఖ సిబ్బంది వైద్యశిబిరం నిర్వహించి రోగులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. ఇందులో ప్రధానంగా అధిక రక్తపోటు, మధుమేహం రోగులకు పరీక్షలు చేసి వారికి మందుబిళ్ళలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఆధార్‌కార్డు కలిగిన ప్రతీ ఒక్కరు బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలని, తద్వార పంట రుణాలు, ఇన్సూరెన్సులు వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పశువులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

పశువులకు సోకే గర్భకోశ వ్యాదుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి గీతా మాలిక అన్నారు. గురువారం మండల పరిధి టీ మాందాపూర్‌లో సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువుల ఉచిత చికిత్స వైద్య శిభిరంలో పాల్గొన్నారు. గర్భంతో ఉన్న పశువులను ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. అనంతరం గ్రామంలోని పశువులను పరిశీలించి మందులను అందించారు. ఉచిత శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి బిక్షపతి, ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్‌గౌడ్, విజయ్ కుమార్, రాజు, సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



పశువులకు ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్న దృశ్యం



గౌడ సత్రం నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేతుల మీదుగా రూ. 11లక్షల డీడీని అందజేస్తున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్

## వేములవాడ గౌడ సత్రం నిర్మాణానికి రూ. 30లక్షల విరాళం

హైదరాబాద్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : వేములవాడ గౌడ సత్రం నిర్మాణానికి తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ రూ. 30లక్షలు విరాళాన్ని ప్రకటించింది. ఆందులో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, శ్రీ రాజరారాజేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేతుల మీదుగా గౌడ సత్రం నిర్మాణ పర్యవేక్షకులు పుంజాల హరిచరణ్ గౌడ్‌కు గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ రూ. 11లక్షల రూపాయల డీడీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, సమన్వయ కమిటీ కన్వీనర్ అయిలి ఎంకన్నగౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు ప్రమేదాస్‌గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యాదర్శి బాలగౌసి వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయం వద్ద నిరసన



కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : పార్లమెంట్‌లో భారత ఉపరాష్ట్రపతిని కాంగ్రెస్ పార్టీ ఎగతాళి చేయడం భారతీయ జనతా పార్టీ తప్పు పట్టింది. దానికి అనుగుణంగా ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో కూకట్‌పల్లి బిజెపి ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, సూర్యారావు, బిజెపి కార్పొరేటర్ మహేందర్ వివిధ డివిజన్ అధ్యక్షులు హాజరయ్యారు. బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మాధవరం క్యాంపు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో పలువురు పాస్టర్ల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. సుమారు 200 మంది పాస్టర్లకు సొంత నిధులతో దుస్తులను అందజేశారు. క్రిస్టియన్ మైనార్టీలకు పవిత్రమైన క్రిస్మస్ వేడుకలను అందచూ సుఖ సంతోషాలతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహా గౌసుద్దీన్, ముద్దం నరసింగ్ యాదవ్, డేవిడ్, రత్నం, పాస్టర్లు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుని వర్థంతి



బేగంబజార్, డిసెంబర్ 21ప్రభాతవార్త: సీనియర్ బిజెపి నాయకులు రాజేశ్వరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పుత్లీబౌలిలో నిర్వహించిన రాజేశ్వరరావు వర్దంతి కార్య క్రమంలో పలువురు పాల్గొన్ని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. ఆర్. లక్ష్మన్‌రావుగుప్త, భరత్ కుమార్, వాణిశ్రీ, రమేష్, దనూష్, అరాధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏ ముఖం పెట్టుకొని ప్రజల ముందుకు తిరుగుతారు

సైఫాబాద్, డిసెంబరు 21 (ప్రభాతవార్త): రాష్ట్ర శాసన సభలో ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని, దాడి లంబాడీ హక్కుల సాధన సమితి అధ్యక్షుడు రఘునాయక్ రూడావత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పరిస్థితులను శాసన సభ ద్వారా ప్రజలందరికి తెలియజేయడం శుభపరిణామమన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సమక్షంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ప్రజలందరికి వివరించడం శుభపరిణామం అన్నారు. ఇంతకాలంలో తప్పుడు విధానాలతో రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వ నేతలు ఇప్పుడు ఏముఖం పెట్టుకుని ప్రజల ముందు తిరుగుతారని ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిధుల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పే లెక్కలకు వాస్తవ పరిస్థితులకు ఎంతో తేడా ఉందని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉన్నప్పటికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి నిండు సభలో ప్రకటించడం హర్షంచదగ్గ విషయమన్నారు. పదేళ్ళ క్రితం రాష్ట్ర ప్రభుత్వం మిగుల బడ్జెట్‌లో ఉందని, నేడు ఆరులక్షల కోట్లు అప్పులుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## దళితులకు గ్రామ పంచాయితీలు ఏర్పాటు చేయాలి

పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్



పి.వి.రావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పబ్బతి శ్రీకృష్ణ

సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త: రాష్ట్రంలో గిరిజనుల పంచాయితీల మాదిరిగానే దళిత గ్రామ పంచా యితీలను ఏర్పాటు చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 65 లక్షలకుపైగా ఉన్న ఎస్సీలకు దళిత గ్రామపంచాయితీలను ప్రభుత్వం ఏర్పాటు చేసి తగిన బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. ఈ మేరకు గురువారం ఎస్ఎస్ఎస్‌లో జరిగిన మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి.రావు 18వ వర్ధంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. పి.వి.రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోట్లాది మంది ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, అభివృద్ధి, హక్కుల సాధన కోసం ఎంతో ఉద్యమించారని, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించారని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో ఆయన ఉద్యోగాన్ని సైతం కోల్పోవలసి వచ్చిందని, చివరికి న్యూఢిల్లీలో ప్రాణాలను అర్పించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.. అంతకు ముందు ఆయన పి.వి.రావు చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సంకి ప్రసాద్, సుధాకర్, వర్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలు చేస్తాం



కోట నీలిమ ను సత్కరిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

బేగంపేట డిసెంబరు 21, ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలోనే అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు ప్రకటించారు. ఈ మేరకు డాక్టర్ కోట నీలిమ ను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ప్రతి కార్యకర్త కృషి చేయడం వల్లే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వివరించారు. అదే స్థాయిలో రెట్టింపు పనిచేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షులు చిరంజీవి, నరేష్, మల్లిఖార్జున్, అమానుల్లా ఖాన్, కృష్ణకుమార్ లు మాట్లాడుతూ కోట నీలిమ ఆధ్వర్యంలో అర్హులకు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి

కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త : మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ డివిజన్‌లో ఉన్న పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డికి ఆదేశాలు ఇవ్వడంతో సనత్‌నగర్ డివిజన్‌లోని రాజరాజేశ్వరి నగర్ కాలనీ, కైలాష్ నగర్ నుంచి స్వామి టాకీస్ వరకు వీడిసిసి రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా తెలంగాణలో అభివృద్ధి పనులు జరగుతూనే ఉంటాయని అన్నారు. ముఖ్యంగా సనత్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభివృద్ధి కార్యక్రమాలను జరిపించడంలో ముందు ఉంటారని ఆయనకు మేము ఎప్పుడు రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, సుభాష్‌నగర్ కౌలాస్ నగర్ ప్రెసిడెంట్ బోగి బాల్‌రాజ్, సూపర్వైజర్ అన్వర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రకాష్‌శర్మ, చక్రవర్తి, ఓమర్, గణేష్ మహిళలు, నాయకురాళ్ళు పుష్పలత, పద్మ, సరితగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివానంద ఎమినెంట్ సిటిజెన్ అవార్డు ప్రదానం

కంటోన్మెంట్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: దేశ విదేశాల్లో ఎంతో పేరు గడించి ఎన్నో అవార్డులు, సత్కారాలు పొందిన ప్రముఖ సైద్దాంతికవేత్త, ఎలక్ట్రికల్ ఇంజనీర్‌లో విశిష్ట అధ్యాపకుడు డా. ముతుకుమల్లి విద్యాసాగర్, వైద్య రంగంలో ఎనలేని కీర్తి గడించి, తన అధునిక వైద్యం ద్వారా ఎంతో మందికి తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కల్పిస్తున్న గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ పద్మభూషణ్ డా. డి నాగేశ్వర్‌రెడ్డిలకు శివానంద ఎమినెంట్ సిటిజెన్ అవార్డులతో పాటు నగదు పారితోషికం, జ్ఞాపిక, ప్రశంస పత్రాలను బహుకరి ఘనంగా సన్మానించారు. గురువారం టివోలి గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యాక్రమంలో సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. రామసుబ్రమణియన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోన్నత వ్యక్తులను సన్మానించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పూజ్య సద్గురు శ్రీ శివానంద మూర్తి ఆదేశాలను, ఆశయాలను ఎన్నో ఎళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యాక్రమంలో సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రాజ్ కందుకూరి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది



వైద్య శిబిరంలో పాల్గొన్న లతమా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లతమా

చార్మినార్, డిసెంబరు 21 ప్రభాతవార్త : సమాజంలోని పేద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని లతమా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, విరుంచి ఆసుపత్రి చైర్మన్ లతమా అన్నారు. హరిఓం చారిటబుల్ ట్రస్ట్, లతమా ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం దేవిబాగ్‌లోని హరిఓం పాలిక్లినిక్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ప్రజలకు బంజారాహిల్స్ లోని విరుంచి ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు మరియు మెడికల్‌కు చెందిన పరీక్షలలో 25 శాతం రాయితీని కల్పిస్తున్నామని, ఆధార్ కార్డు చూపించ వలసి ఉంటుందని ఈ అవకాశాన్ని పాతనగరం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరిఓం పాలిక్లినిక్ ఎండి గౌరీశంకర్ సోనీ, పవన్‌గురు, బిజెపి నాయకులు పవన్‌మిశ్ర, మెఘారాణి అగర్వాల్, పంకజ్‌వర్మ, సరిత, యమన్‌సింగ్, విరుంచి ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## బలిజేపల్లి లక్ష్మీకాంతం నాటకరచనలో దిట్ట

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

చిక్కడపల్లి, డిసెంబరు 21 (ప్రభాతవార్త): బలిజేపల్లి లక్ష్మీకాంతం కవి నాటక రచనలో దిట్ట అని, ఆయన రచించిన సత్యహరిశ్చంద్ర నాటకం వేల ప్రదర్శనలు జరిగి నేటికి నిత్యనూతనంగా ఉందని శాసనమండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా బలిజెపల్లి లక్ష్మీకాంత కవి సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనాచారి మాట్లాడుతూ లక్ష్మీకాంతకవిత అసాధరణ అవధాన పండితుడు అని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు, హాస్యవధాని శంకరనారాయణ మాట్లాడుతు బలిజేపల్లి నాటకకర్త కాక నటుడు, స్వాతంత్ర్య సమరంలో జైలుకు వెళ్లారన్నారు. వరవిక్రయం వంటి సినిమాలలో నటించిన ఆయన నాటితరం నటులకు మార్గదర్శనంగా నిలిచారన్నారు. బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి సీనియర్ నేత, సంఘసేవకులు నైషదం సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వ్యక్తికి ఇద్దరు దాతల కాలేయం

గచ్చిబౌలి, డిసెంబరు 21 ప్రభాతవార్త : వైద్య చికిత్సల్లో నగర వైద్యులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని రోగుల ప్రాణాలను కాపాడుతున్నారు. ఒకే వ్యక్తికి ఇద్దరు దాతల నుంచి సేకరించిన కాలేయాన్ని కాలేయ మార్పిడి ద్వారా అమర్చిన వైద్యులు సరికొత్త చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా నిర్వహించిన ఈ తరహా శస్త్రచికిత్సను నానక్‌రాంగూడలోని స్టార్ ఆసుపత్రి వైద్యులు నిర్వహించారు. ఈమేరకు గురువారం ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రోగితో పాటు కాలేయ దానం చేసిన రోగి బంధువులు, డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి గోపిచంద్ మన్నంతో కలిసి లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చీఫ్ డాక్టర్ రాఘవేంద్ర బాబు వివరాలు వెల్లడించారు. కర్నూలుకు చెందిన మహేశ్ లివర్ సిరోసిస్ వ్యాధితో గత అక్టోబరు 23న తమ ఆసుపత్రికి వచ్చాడన్నారు. పరీక్షలు నిర్వహించి వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని గుర్తించినట్టు తెలిపారు. మందులతో నయం చేసే అవకాశం లేకపోవడం, అత్యవసరంగా కాలేయ మార్పిడి చేయాల్సి ఉండడంతో కుటుంబ సభ్యులతో చర్చించగా మహేశ్ భార్య, సోదరుడు కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. కాగా దాతల ఆరోగ్య స్థితితో మహేశ్‌కు అవసరమైన 800 గ్రాముల పూర్తి కాలేయాన్ని ఒక్కరి వద్ద నుంచి తీసుకునే అవకాశం లేదని గుర్తించి, ఇద్దరు దాతల నుంచి కాలేయాన్ని సేకరించి మహేశ్‌కు అమర్చాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈమేరకు భార్య వద్ద నుంచి సేకరించిన కాలేయాన్ని మహేశ్ కుడి కాలేయానికి, సోదరుడి వద్ద నుంచి సేకరించిన కాలేయాన్ని ఎడుమ కాలేయానికి అమర్చి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించామన్నారు. ఈ విధమైన శస్త్రచికిత్స తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారి నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం దాతలు, రోగి పూర్తి ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ఆసుపత్రి డాక్టర్లు తనకు మరో జన్మను ప్రసాదించారని రోగి మహేశ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాహుల్, రమేశ్ గూడపాటి, ఆదిత్య, భరత్, ప్రవీణ్, హారీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

చిక్కడపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్షదైవం చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని బుధవారం ఆలయాన్ని నీటితో శుద్దిచేసే కార్యక్రమాన్ని ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగాయి. 23న జరిగే వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేలాదిగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. భక్తులకు తీర్థప్రసాదాల వితరణ తదితర అంశాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు వివరించారు. భక్తులు ఇక్కడ జరిగే ఏర్పాట్ల విషయంలో ఆలయం నిర్వాహకులతో సహకరించాలని కోరారు. జిహెచ్ఎంసి, వాటర్‌బోర్డు, విద్యుత్తు, పోలీసు శాఖ అధికారులు సిబ్బంది కూడా సహకరించాలని కోరారు. కాగా 22వ తేదీ వరకు పహల్‌పత్తు ఉత్సవాలు ఐదు రోజుల పాటు జరుగుతాయని, అదే రోజు సాయంత్రం ఆరు గంటలకు 'దేవాలయం ద్వారబంధనము' ఉంటుంది. 23న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు. 23 నుంచి 27వరకు రాపత్తు ఉత్సవాలు, 27న రాత్రి ఏడు గంటలకు నమ్మాళ్వార్ పరమపదోత్సవం ఉంటుందన్నారు. 2024 జనవరి 11న ఉదయం ఐదున్నర గంటలకు కుడారై ఉత్సవం ఉంటుందని, 14న భోగి పండుగ సందర్భంగా రాత్రి ఏడు గంటలకు గోదా సమేత రంగనాథ స్వామి వారి కల్యాణం ఉంటుందని, 15న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం ఉంటుందన్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని, భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయం అధికారులు వెల్లడించారు.

## కూకట్‌పల్లి జెఎన్‌టియూలో నేడు గ్లోబల్ అల్యూమిని మీట్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జెఎన్‌టియూలో నేడు గ్లోబల్ అల్యూమిని మీట్ ఏర్పాటు చేసినట్లు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కట్ట నరసింహా రెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ గోవర్ధన్, రిజిస్ట్రార్ మంజూరు హుస్సేన్‌తో పాఉట ప్రజా సంబంధాల అధికారి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ కార్యాలయం ప్రారంభం

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 21, ప్రభాతవార్త : కూకట్‌పల్లి జెఎన్‌టియూ యూనివర్సిటీ క్యాంపస్‌లో గల ఐఎస్‌టి బిల్డింగ్‌లో నూతన ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్‌గా నియామకం పొందిన డాక్టర్ కె.విజయ కుమార్‌రెడ్డి కాలేజీలో అనేక సంస్కరణలు చేపట్టారు. ప్రిన్సిపాల్ ఆఫీస్ ప్రారంభం చేస్తూ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి మాట్లాడుతూ మనది సాంకేతిక యూనివర్సిటీ కాబట్టి ముందు మనం మన వద్ద ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగంలోకి తెచ్చుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ ఆఫీస్ సకల సౌకర్యాలతో ఉన్నదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.మంజూరు హుస్సేన్, డైరెక్టర్ డా.గోవర్థన్, డా.తార కళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ డా.జి.వి. నర్సింహారెడ్డి, అన్ని డిపార్ట్‌మెంట్‌ల హెచ్‌ఓడిలు ఆయా డిపార్ట్‌మెంట్‌ల యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్స్, జాయింట్ రిజిస్టర్ మాధవరెడ్డి, టీచింగ్ నాన్ టీచింగ్, పొరుగు సేవల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను తగ్గించి శాస్త్రీయ పన్ను విధానం తేవాలి : బిజెపి

నిజాంపేట్, డిసెంబర్ 21, ప్రభాతవార్త : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 2019 జూన్ ముందు నిర్మించబడి ఉన్న ఇండ్లకి ఎలాంటి కారణం లేకుండా రెండింతలు ప్రాపర్టీ టాక్స్ పెంచిన మున్సిపల్ అధికారులు, తగ్గించకుండానే మరొకసారి 12శాతం ప్రాపర్టీ టాక్స్ భూ విలువ ఆధారంగా విధించే ప్రయత్నాలు మానుకోవాలని, జిహెచ్ఎంసి లాగా ఇంటి పన్ను రెంటల్ ఆధారంగా విధించాలని, అదేవిధంగా గత సంవత్సరం పెంచిన పన్నులు తగ్గించాలని బిజెపి ఆందోళన సందర్భంగా సవరిస్తామని హామి ఇచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే పెంచిన పన్నులు తగ్గించాలని గురువారం మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం నూతన భవనాలు ప్రాపర్టీ అసెస్మెంట్ కోసం అప్లై చేసుకుంటే వారికి సమాత్రమే నూతన మున్సిపల్ చట్టం ప్రకారం ఆస్తి పన్ను అండర్ సెక్షన్ 82 టూ 105 వరకు స్పష్టంగా ఉన్నది. కానీ నిజాంపేట్ కార్పొరేషన్‌లో ఇప్పటివరకు ఒకే ఆస్తిపన్ను విధానం లేకపోవడం కాకుండా, ఇప్పటికి కూడా పంచాయతీరాజ్ చట్టం 2014 ప్రకారం పన్నులు వసూలు చేయడం, కార్పొరేషన్ ఏర్పడి మూడు సంవత్సరాలైనా శాస్త్రీయమైన ఆస్తిపన్ను విధానం ఖరారు చేయకపోవడం గత బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కిషాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్‌రాజు, సోషల్ మీడియా కో కన్వీనర్ సురేష్, ఓబీసి మోర్చా అధ్యక్షులు మదన్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, విసి మోచన్ జనరల్ సెక్రటరీ ముఖేష్, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 24న రవీంద్రభారతిలో 'ప్రవాసీ తెలంగాణ దివాస్'

తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం




కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న టిడిఎఫ్ ప్రతినిధులు

హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త: తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (టిడిఎఫ్-యుఎస్ఏ) ఆధ్వర్యంలో ఈనెల 24న (ఆదివారం) రవీంద్రభారతితో 7వ ప్రవాసీ తెలంగాణ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టిడిఎఫ్-యుఎస్ఏ ప్రెసిడెంట్ దివేష్ అనిరెడ్డి, టిడిఎఫ్ మాజీ అధ్యక్షురాలు కవితా చెల్లా తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిరెండేళ్లకోసారి ప్రవాసీతెలంగాణ దివాస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో స్కిల్‌డెవలప్‌మెంట్, వ్యవసాయం, నీటిపారుదల, ఆరోగ్య సంరక్షణ రంగాలపై అవగాహన కల్పించనున్నామని అలాగే తెలంగాణ కళాకారులచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అడ్వయిజర్ డిపిరెడ్డి, జైకిసాన్ చైరనమన్ నరేందర్, రణధీర్ బద్దం, అరుణ్ తుల, కన్వీనర్ వినీల్, అంజనా, శివంత్, మహేష్, కోమల్, ప్రియాంక, సత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన నగర సిపి



చార్మినార్, డిసెంబరు 21 ప్రభాతవార్త : నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట. శ్రీనివాస్‌రెడ్డి గురువారం హైదరాబాద్ పాతనగరంలో పర్యటించారు. నగర పోలీస్ కమిషనర్‌గా నియమితులైన శ్రీనివాస్‌రెడ్డి మొదటి సారిగా పాతబస్తీకి విచ్చేశారు. ముందుగా సిపి శ్రీనివాస్‌రెడ్డి పాతబస్తీ పురానీహవేలీలో ఉన్న దక్షిణ మండలం డిసిపి కారా ్యలయాన్ని సందర్శించారు. పాతనగరంలోని శాంతి భద్రత విషయాలపై సిపి శ్రీనివాస్‌రెడ్డి డిసిపి సాయి చైతన్యతో సమావేశమయ్యారు. అక్కడ నుంచి చార్మినార్ పోలీస్ స్టేషన్‌కు నగర్ పోలీస్ కమిషనర్ చేరుకు న్నారు. చార్మినార్ పోలీస్ స్టేషన్, చార్మినార్ ఎసిపి కారా ్యలయాన్ని ఆయన సందర్శించారు. శాంతి భద్రతలతో పాటు సిబ్బంది పని తీరు, బందోబస్తు తదితర విషయాలపై సిపి శ్రీనివాస్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య, అడిషనల్ డిసిపి షేక్ జహాంగీర్, చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్, చార్మినార్ అడిషనల్ ఇన్స్పెక్టర్ బాలస్వామితో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ హైస్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే




వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ముషీరాబాద్, డిసెంబర్ 21, ప్రభా తవార్త: అంబర్‌పేట సెయింట్ పాల్స్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. చిక్కడపల్లి త్యాగరాజగాన సభలో జరిగిన ఈ వేడుకలకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఆయనను శాలువాలతో సత్కరించారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందచేశారు. పాఠశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను, విద్యార్థులను, ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు.



ఎమ్మెల్యే కసిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న అసోషియేషన్ సభ్యులు

## ఆత్మీ సమ్మేళనానికి హాజరుకావాలి

**ఆమనగల్లు, డిసెంబర్21, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ నిర్వహించతలపెట్టిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిని వెల్ఫేర్ అసోషియేషన్ ప్రజాప్రతినిధులు కోరారు. అసోషియేషన్ అధ్యక్షుడు ఎంఏ పాష ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు. డిసెంబర్ 24 ఆదివారం రోజు ఆమనగల్లు పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వారు ఎమ్మెల్యేకు వివరించారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో నియోజకవర్గ ప్రతినిధిగా కార్యక్రమానికి హాజరై సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని వారు ఎమ్మెల్యే కసిరెడ్డిని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోషియేషన్ ప్రతినిధులు జిల్లెల సుదర్శన్‌రెడ్డి, మ్యాక వెంకటేశ్వర్‌రెడ్డి, ఆరీఫ్, పర్వతాలు తదితరులు ఉన్నారు.

## గ్రీన్‌మేకర్స్ సేవలు అభినందనీయం



ప్రధానోపాధ్యాయునికి సౌండ్ బాక్స్ అందజేస్తున్న గ్రీన్ మేకర్స్ అసోషియేషన్ సభ్యులు

**ఆమనగల్లు, డిసెంబర్21, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శివాలయం కాలనీ మసీదు ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రీన్ మేకర్స్ అసోషియేషన్ స్వచ్ఛంధ సంస్థ ఉచితంగా సౌండ్ సిస్టం అందజేసింది. అసోషియేషన్ అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ప్రధానకార్యదర్శి ఎన్.సురేష్‌కుమార్‌తో కలిసి గురువారం అసోషియేషన్ సభ్యులు రూ. 10వేలు పైబడి విలువగల రీఛార్జిబుల్ సౌండ్ సిస్టంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్న వెంకటేశ్‌కు అందజేశారు. పాఠశాలకు చెందిన చిన్నారులకు సౌండ్ సిస్టం అందుబాటలో లేకపోవడంతో కొంత వెలితిగా భావించారు. విషయం గ్రీన్ మేకర్స్ దృష్టికి తీసుకురాగా నూతనంగా సౌండ్ సిస్టంను కొనుగోలు చేసి పాఠశాలకు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పున్న వెంకటేశ్ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన గ్రీన్ మేకర్స్ అసోషియేషన్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. రవికిరణ్, రంగారావు, చంద్రశేఖర్, లక్ష్మణ్, మల్లేశ్, దినేష్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు లేకుండా పరిష్కరిస్తాం

**-విద్యుత్ శాఖ డీఈఈ శివశంకర్**



గ్రామంలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీఈఈ శివశంకర్

**షాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను గుర్తించి వాటిని సత్వర పరిష్కారం కోసం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేధికను నిర్వహిస్తున్నామని విద్యుత్ శాఖ డీఈఈ శివశంకర్ అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని ఏట్లఎర్రవల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ఎస్‌పీడీసీఎల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషరఫ్ అలీ ఫరూఖీ ఆదేశానుసారం గ్రామంలో లూప్‌లైన్లు, నూతన స్థంబాల ఏర్పాటు, అవసరం మేర సరిచేస్తామన్నారు. గ్రామంలోని పాఠశాల భవనం పైనుండి వెళ్తున్న విద్యుత్ వైర్లను అప్పటికప్పుడే మార్చినట్లు తెలిపారు. గృహ వినియోగదారుల విద్యుత్ బిల్లులపై అవగాహన కల్పించామన్నారు. చేవెళ్ల ఏడీ స్వామి, షాబాద్ ఏఈ నరేందర్, టీపీసీసీ పీసరి సురేందర్‌రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సింధు, లైన్‌మెన్లు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## సుద్ద గనులు మరియు సుద్ద పరిశ్రమల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

**పెదేముల్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త) :** సుద్ద గనులు మరియు సుద్ద పరిశ్రమల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎండి.బాబర్, అధ్యక్షులుగా సైయ్యద్ జుల్ఫిఖర్ హుస్సేన్ (అసిఫ్), ఉపాధ్యక్షులుగా పి. మహిపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఉప్పర రవీందర్, సహాయ కార్యదర్శులుగా కె.వినోద్ కుమార్, డివై చిన్న నర్సిములు, కోశాధికారిగా ఎండి జహీర్ బాబా, సలహాదారుగా ఎంవి.రాంరెడ్డి, టి.బస్వరాజ్, యు.మల్లేశం, పి.బలవంత్‌రెడ్డి, ముఖ్యకార్యవర్గ సభ్యులుగా బి.అయ్యపురెడ్డి, బి.బిచ్చప్ప, పి.అంజిల్‌రెడ్డి, విజయ్ నవభారతి, కె.గోపాల్‌రెడ్డి,జె.మహిపాల్‌రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**-మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

బొంరాస్‌పేట్,డిసెంబర్21,ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గంలోని కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం బుర్రితాండలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో అన్నారు.పార్టీ విజయం కోసం కృషిచేసిన ప్రతి నాయకులు,కార్యకర్తకు తాను అండగా ఉంటానని ఎవ్వరూ కూడా అధైర్యపడవద్దన్నారు.రానున్న స్థానిక, పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని వారికి సూచించారు.అనంతరం దుద్యాల్ మండలం కుదురుమళ్ల గ్రామంలో యువనాయకులు శరణ్ తండ్రి గతవారం మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైలెట్ రూ.1680 కోట్లు ఎక్కడ పెట్టారు

**జడ్పీటీసీ ధారాసింగ్, మురళీకృష్ణ**

**తాండూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మోసాలకు కేరాఫ్ అడ్రస్ అయిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి రూ.1680ను తెచ్చానని పదేపదే ప్రకటించడం సిగ్గు చేటని, దమ్ముంటే ఎక్కడ వెచ్చించి అభివృద్ధి చేశారో బహిరంగంగా వివరించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. జడ్పీటీసీ ధారాసింగ్, లైబ్రరీ మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, తాండూరు నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు హబీబ్‌లాల, నర్సింహులుగౌడ్, నర్సిరెడ్డి, నాగప్ప, గోపాల్, సీనియర్ నేత సర్ధార్‌ఖాన్, మహిళా నేతలు శోభారాణి, మాధవి, యూత్ లీడర్ బంటు వేణుగోపాల్, రాము తదితరులు గురువారం ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్‌ల తీరుపై విరుచకపడ్డారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పది రోజులు కూడా కాకున్నా సంయమనం కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే అవాకులు చవాకులు మాట్లాడారని విమర్శించారు. తాండూరు నుంచి వికారాబాద్ రోడ్డు 9 ఏండ్లుగా నానబెట్టిన ఘనత టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, మంత్రులకే దక్కిందని ధారాసింగ్, మురళీ వ్యాఖ్యానించారు. అప్పట్లో ఈ రోడ్డు పూర్తి చేయడం చేతకాని దద్దమ్మలు ఈరోజు గతుకుల రోడ్డుపై గంటల తరబడి ప్రయాణం సాగుతుందని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. పదేపదే 1680 కోట్ల రూపాయలతో తాండూరు అభివృద్ధి చేశామని చెబుతున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ ఎక్కడా పనులు పూర్తి చేయలేదని విమర్శించారు. కేవలం కాగితాలకే పరిమితమైన జీవోలను తెచ్చి తాండూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అక్రమాలు, దాడులు, దౌర్జన్యాలు, మోసాలు, ఆక్రమణలు, వసూళ్లు, అఫ్తాలు వంటి కల్చర్ తాండూరుకు తెచ్చిన ఘనులు రోహిత్‌రెడ్డి, ఆయన తండ్రి విఠల్‌రెడ్డికే దక్కిందని ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తులు ఈరోజు అమాయకంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినా ఇంకా బుద్ది మారకపోవడం శోచనీయమని విమర్శించారు. 2018లో కాంగ్రెస్ బిక్షతో గెలిచి తీరని ద్రోహం చేసి బీఆర్ఎస్‌లో చేరిన రోహిత్‌కు ప్రజలు ఈసారి బుద్ధి చెప్పారని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి రివ్యూ మీటింగ్‌లో పలు పనులను రద్దు చేయాలని ఆదేశించిన మాట వాస్తవమని వారు గుర్తు చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడే పనులు ప్రజలకు ఎలాంటి అవసరాలకు ఉండవని అన్నారు. ఎస్‌డీఎఫ్ నిధులంటూ బోగస్ జీవోలు తెచ్చి పనులు ప్రారంభించిన వాటిని నయా పైసా డబ్బులు ఖాతాలో జమ కాలేదని వారు గుర్తు చేశారు. మోసపూరితంగా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే వ్యక్తులు రోహిత్‌రెడ్డి చుట్టూ ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యక్తుల మాటలను ప్రజలు విశ్వసించబోరని అన్నారు.



బి.రవీందర్‌నాయక్ బాధ్యతలు చేపట్టటంతో కార్యాలయంలో ఆయనను కలిసి సన్మానించి అభినందనలు తెలిపిన జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి, వైద్యులు

## తెలంగాణ ఆరోగ్యశాఖ సంచాలకులుగా రవీందర్‌నాయక్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 21, ప్రభాతవార్త**

రాష్ట్ర ఆరోగ్యశాఖ సంచాలకులుగా డాక్టర్ బి.రవీందర్‌నాయక్ బాధ్యతలు స్వీకరించటంతో రాష్ట్ర కార్యాలయంకు వెళ్లి మర్యాద పూర్వకంగ మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి, వైద్యులు ఆయనను కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. గురువారం వారు మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర కార్యాలయంకు వెళ్లి రాష్ట్ర ఆరోగ్యశాఖ సంచాలకులుగ నియమితులై బాధ్యతలు చేపట్టటంతో డాక్టర్ రవీందర్‌నాయక్‌ను కలిసి సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు వారు ఆయనకు తెలియజేశారు. దీనిలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామితో పాటు జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సరస్వతిలు కలిశారు.

## జాతీయ అడ్వంచర్ క్యాంపుకు కంటింజెంట్ లీడర్‌గా రవీందర్‌రెడ్డి

**షాద్‌నగర్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త) :** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రతి ఏటా నిర్వహించే జాతీయ స్థాయి అడ్వెంచర్స్ క్యాంపుకు ఈ ఏడాది పాలమూరు విశ్వవిద్యాలయం నడుంచి కంటిం జెంట్ లీడర్‌గా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొపె.సర్ డాక్టర్ సామ రవీందర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ఉత్తర భార తదేశంనుంచి ఎంపిక చేసిన రాష్ట్రాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం నుంచి విద్యార్థులను ఎంపిక చేసి వారం రోజుల పాటు అడ్వెంచర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ క్యాంపు వల్ల బిన్న రాష్ట్రాల నుంచి విద్యార్థులు రావడంతో వారి భిన్న సంస్కృతులు, జీజవన విధానాల గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అంతేకాకుండా శారీరక ధారఢ్యం పెంచే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాజధాని షిమ్లా సమీపంలోని నార్కండ అనే ప్రదేశంలో నిర్వహించే ఈ క్యాంపుకు షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే నవీన్ అనే విద్యార్థిసహితం ఈ క్యాంపుకు ఎంపికైనట్లు ఆయన వివరించారు. క్యాంపుకు ఎన్నిక కావడం పట్ల పాలమూరు విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల, అధ్యాపకుల బృందం, విద్యార్థులు అభినందించారు.

## ఉపరాష్ట్రతికి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

**చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి జనార్ధన్‌రెడ్డి.**



చేవెళ్లలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

**చేవెళ్ల, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** భారత ఉపరాష్ట్రపతిని కించపరిచిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ ఆవరణలో ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధన్‌కర్‌ని మిమిక్రీ చేస్తూ టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీని వెక్కిరిస్తూ చేసిన చర్యలను ఖండిస్తూ నిరసనగా చేవెళ్ల మండల అసెంబ్లీ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాహుల్ గాంధీ చేసిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థి రాహుల్‌గాంధీ అని చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సిగ్గుపడే విధంగా భారత ఉపరాష్ట్రపతిని కించపరిచిన రాహుల్‌గాంధీ వెంటనే చేసిన తప్పును తెలుసుకొని భారతదేశ సమాజానికి,యావత్ ప్రజానికానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా బిజేపి ఉపాధ్యాక్షులు జంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీదర్‌రెడ్డి, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, రాము, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, బీజేపీ నాయకులు కృష్ణ, మండల దళిత మోర్చ అధ్యక్షులు బండారి చంద్రశేఖర్‌రెడ్డి, బీజేవైఎం నాయకులు జయసింహ,నవీన్, గణేష్, షాబాద్ మండల నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ముక్కోటి ఏకాదశి..ఆలయాల్లో ఏర్పాట్లు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి కోసం వైష్ణవ ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి, ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి, ఎన్‌ఎఫ్‌సీనగర్ విశ్వేశ్వరగిరి క్షేత్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి, చౌదరిగూడ విజయపురి కాలనీలోని శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశికి భక్తులు పెద్ద సంఖ్యలో రానుడంటంతో ఉత్తర ప్రవేశద్వారం భక్తులకు స్వామి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 23న వెంకటాపూర్‌లో స్వయంభుగా వెలిసిన శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి (మూలవిరాట్)కు సమస్త గ్రహ దోషాలు తొలిగి లక్ష్మి రటాక్షం పొందడానికి దివ్యమైన పంచ అమృతాలు, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం అనంతరం నూతన వస్త్రాలంకరణ, సువర్ణ పుష్ప అర్చన నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఉదారి వేణుగోపాల్ తెలిపారు. ఈసందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు టెంటువేసి వరుస క్రమంలో స్వామి దర్శనం చేసుకునేందుకు క్యూల్యలైను, మంచినీటి తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వైకుంఠ ధ్వారం ద్వారా స్వామిని దర్శించుకొని స్వామి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ వేణుగోపాల్ కోరారు.

## కందుకూరు లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**కందుకూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** అధునిక జీవన విధానంలో లోప బూయిష్టమైన అహరపు అలవాట్ల వలన ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు గురికా వలసి వస్తుందని లయన్ జిల్లా 320 వైస్ గవర్నర్ లైన్ డా మహేంద్రకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కందుకూరు మండలంలో కందుకూరు లైన్స్‌క్లబ్ అద్వర్యంలో ఉచిత వైద్యశిభిరాన్ని ప్రాంరంబించారు. ఈ సందర్భంగతా కీళ్ళనొప్పులు, న్యూరో సమస్యలు వంటి వాటిపైన పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమానికి ముక్య అథిదిగా హజరై శిభిరాన్ని ప్రారంబించిన అయన మాట్లాడుతు స్వచ్ఛమైన పాలు, పెరుగు వాడకం తగ్గిందని కార్బొనేటెడ్ డ్రింక్స్ అయిన శీతల పానీయాల వాడకం పెరిగిందని దానివలన నాడీవ్యంస్త, కీళ్ళ వ్యవస్త దెబ్బతింటుందన్నారు. లైన్ అంజిరెడ్డి, అంజయ్య, కొండల్‌రెడ్డి, వెంకటరంగారెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్లు గుప్త, రామన్‌బాబు పాల్గొన్నారు.



మండల కార్యాలయ అధికారికి వినతిపత్ర ం అందజేస్తున్న సీఐటీయు కార్యదర్శి సవిత, కార్మికులు

## కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని వినతి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికులకు గత 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సిఐటీయు మండల కార్యదర్శి ఎన్.సబిత ఆధ్వర్యంలో కార్మికులు మండల కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేసి నినాదాలు చేశారు. 11 గ్రామపంచాయతీలలో దాదాపు 250 మంది కార్మికులు చాలిచాలనీ వేతనాలపై ఆధారపడి జీవిస్తున్నారని 4 నెలలుగా వేతనాలు లేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలను చెల్లించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకురాలు జి.నాగమణి, ఎస్.సుజాత, ఎస్.భారతమ్మ, లక్ష్మమ్మ, సిహెచ్. కిష్టమ్మ, శ్రావణి, ఎం.జ్యోతి, భవాని, ఎ.జంగమ్మ, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయింపు: పావని



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని

**ఘట్‌కేసర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలోని కాలనీలో రోడ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 12వ వార్డులోని అంబేద్కర్‌నగర్‌లో గురువారం ఆమె సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. మున్సిపల్ నుంచి 12వ వార్డు అభివృద్ధికి రూ.10 లక్షలు కేటాయించగా మొదటగా రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు చేపడుతున్నామని ఆమె తెలిపారు. అంబేద్కర్‌నగర్ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ మేకల పద్మారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మారుతీ, కాంట్రాక్టర్ రవి, నాయకులు పల్లె విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## పరిశ్రమల్లో సాంకేతికత పాత్ర కీలకం



ఏయూలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పలు రంగాల ప్రముఖులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం, ఎనిగ్మా, ఐఎస్‌టియు కింద రెస్కెల్ సహకారంతో 'కోడ్ వితౌట్ బ్యారియర్స్' పేరుతో ఈవెంట్‌ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్ కొంగర, సీనియర్ టెక్నికల్ ప్రోగ్రామ్ మేనేజర్- మైక్రోసాఫ్ట్ సీనియర్ కన్సల్టెంట్ గౌరవ అతిధిగా విచ్చేసిన మణికాంత్, ఏఐ హెచ్‌ఓడి ఎ.మల్లికార్జున్‌రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమ సమన్వయకర్తగా అసిస్టెంట్ ప్రిఫెసర్ ఎస్.శిల్ప, ఎఐ రిసోర్స్‌పర్సన్, సీనియర్ టెక్నికల్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాస్ కొంగర టెక్నాలజీ రంగంలో జనరేటివ్ ఎఐ పాత్రను పరిచయం చేశారు. మానవ జీవితాన్ని రోజురోజుకు ఎలా ప్రభావితం చేస్తుందో పరిచయం చేశారు. నైపుణ్యాలు మిస్టర్ మణికాంత్ విద్యావేత్తలు, పరిశ్రమల్లో సాంకేతిక పాత్రను విశ్లేషించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



విద్యుత్ సమస్యల గురించి క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను వినియోగదారుల నుంచి అడిగి తెలుసుకుంటున్న ఇబ్రహీంబాగ్ డివిజన్ ట్రాన్స్‌కో డిఈ శివశంకర్

**శంకర్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఇబ్రహీంబాగ్ డివిజన్ ట్రాన్స్‌కో డిఈ శివశంకర్ అన్నారు. ఏర్వగూడ గ్రామంలో గురువారం ఆయన పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను వినియోగదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. నియంత్రికల వద్ద ఆన్,ఆఫ్‌లు సక్రమంగా లేవని, గ్రామంలో మూడు విద్యుత్ స్థంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, కొన్ని స్థంభాలు వంగి పోయాయని, పొలాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని రైతులు డిఈ దృష్టికి తెచ్చారు. విద్యుత్ స్థంభాలు కావాలని గ్రామ సర్పంచి శ్రీకాంత్ డిఈకి తెలిపారు. ఈ గ్రామంలో ఉన్న సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని డిఈ వివరించారు. గ్రామాల్లో పర్యటించి ఇబ్బందులను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఏఈ ప్రదీప్‌కు సూచించారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు ప్రకటించాలి

**-గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు అనిల్‌నాయక్**



.మాట్లాడుతున్న అనిల్ నాయక్

**అక్కన్నపేట,డిసెంబరు21,ప్రభాతవార్త**

బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి15ను దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన మోర్చ మండల అధ్యక్షులు బానోతు అనిల్‌నాయక్ డిమాండ్ చేశారు.గురువారం రోజున అక్కన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో కులాలు,మతాల వారీగా వారి,వారి పండగలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నా బంజారులకు ఏఒక్క సెలవు లేదన్నారు.ప్రత్యేక జీవన విధానం కలిగిన జంజారా జాతి వారు దేశంలో 29 రాష్ట్రాలలో ఉన్నారని బంజారులను చైతన్య పరిచిన సంత్‌సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్య పవన్‌కళ్యాణ్‌నాయక్,బానోతు పవన్‌నాయక్,మాలోతు రాకేష్, జగదీశ్వర్,వీనయ్‌వర్ధన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చాడ



మృతుని చిత్రపటానికి పూలమాల వేస్తున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్,డిసెంబరు21,ప్రభాతవార్త**

హుస్నాబాద్‌కు చెందిన సీనియర్ పురోహితులు రామక చంద్రమౌళి ఇటీవల గుండెపోటుతో మరిణించగా విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్,కౌన్సిలర్ గోవింద రవి,జిల్లా కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి,నాయకులు గూడ పద్మ,జనగాం రాజ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి భూ కబ్జాలపై విచారణ చేపట్టాలి

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు**



విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లు సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ సర్పంచ్ తనయుడు పూర్తిగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డడని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన కొంత మంది బిఆర్ఎస్ నాయకులు అధికారిన్ని అడ్డుపెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడ్డారని అరోపించారు.మిట్టపల్లి గ్రామంలోని విలువైన ప్రభుత్వ భూములను ధర్జాగా కబ్జాలు చేశారని పేర్కొన్నారు. మిట్టపల్లి సర్పంచ్ తనయుడు పోర్జరీ సంతకాలతో గ్రామ పంచాయతీ నిధులను కాజేశారని అరోపించారు. మిట్టపల్లి సర్పంచ్ తనయుని అస్తులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అధికారిన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డిన కొంత మంది బిఆర్ఎస్ నాయకులపై జిల్లా కలెక్టర్ విచారణ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు యాజుద్దీన్,గ్యాదరి మధు, రశద్, ఫయాజ్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి**

**షాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** ముదిరాజ్ సంఘం అభివృద్దికి తనవంతు కృషి చేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ ముదిరాజ సంఘం నాయకులు నగరంలోని మధుసూదన్‌రెడ్డి నివాసంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు లింగం, గౌరవ అధ్యక్షులు వెంకటయ్య, సంఘం నాయకులు ఉన్నారు.

## జాతీయ బాక్సింగ్ పోటీలకు చెరుకూరు గురుకుల విద్యార్థుల ఎంపిక

**మొయినాబాద్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు చెరుకూరు గురుకుల బాక్సింగ్ అకాడమి విద్యార్థులు ఎంపికయ్యారు. 67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2023 ఈ నెల 19 నుంచి 20 వరకు తొర్రూర్ జడ్‌పిహెచ్ఎస్‌లో జరిగాయి. సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర బాక్సింగ్ అకాడమి చిలుకూరు నుంచి బంగారు పతకాలు సాధించిన విద్యార్థుల్లో 42 కిలోల విభాగంలో కె.భరత్, 56 కిలోల విభాగంలో పి.చిరంజీవి, 81 కిలోల విభాగంలో కె.అశ్విక్‌లు ఉన్నారు. వెండి పతకాలు సాధించిన వారిలో 40 కిలోల విభాగంలో ఎస్ వాసుదేవన్, 52 కిలోల విభాగంలో ఎన్.రాకేష్, 63 కిలోల విభాగంలో ఎస్ విష్ణువర్ధన్, కాంస్య పతకాలు సాధించిన వారిలో 46 కిలోల విభాగంలో కె.విగ్నేష్, 44 కిలోల విభాగంలో పి.రిషి కపూర్, 50 కిలో విభాగంలో పి.సాయి సిద్దార్ధ ఉన్నారు. కాగా వీరిలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు 67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపియ్యారు. ఈ జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 24 నుంచి 29 వరకు మహారాష్ట్రలోని అకోలాలో జరుగుతాయి. జాతీయ స్థాయి పోటీలకు ఎంపకైన విద్యార్థులను ఆర్‌సిఓ డా.శారద వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ అభినందించారు.

## పురోగతిని సజావుగా అనుసంధానం చేస్తుంది

శామిర్‌పేట డిసెంబరు21,ప్రభాతవార్త : ఎలివేటర్ పరిశ్రమలో అగ్రగామిగా కొనసాగుతున్న గ్లోబల్ లీడర్ టీకే ఎలివేటర్,తమ కొత్త హూమ్ ఎలివేటర్ కాన్సెప్ట్ ఎంటా విల్లాని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.ఇక్కడి లగ్జరీ హౌసింగ్ ,జీవనశైలి ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా రూపొందించారు. సమర్థవంతమైన కాంపాక్ట్ డిజైన్,మెరుగైన సౌందర్యంతో తాజా సాంకేతిక పురోగతని సజావుగా అనుసంధానం చేస్తుంది.

## చిద్రుప్పలో గ్రామ సభ సక్సెస్

**కంది, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
మండలంలోని చిద్రుప్ప గ్రామంలో గురువారం గ్రామ సభను నిర్వహించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆయిల్ ఫామ్ పథకాలపై వ్యవసాయ అధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు చర్చించారు. ఉద్యాన వన శాఖ అధికారి శైలజ మాట్లాడుతూ రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుకు సంబంధించ మొక్కలు, డ్రిప్, అంతర్‌పంటలకు సబ్సిబీ లభిస్తుందన్నారు. ఆయిల్ ఫాం సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అశోక్, ఏఈఓ స్వాతి, గ్రామ రైతులు ముత్యాలు, గణేశ, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు



జహీరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు

**జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో రద్దీ రోజు రోజుకు పెరుగుతుండటం, వాహన చోదకులు ప్రయాణానికి ఇబ్బందులు పడుతుండటంతో జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె శ్రీకాంత్ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. జాతీయ రహదారి నుంచి వన్ వే ట్రాఫిక్‌ను గురువారం నుంచి అమలు ఆరంభం అయింది. బస్టాండు నుంచి సింధు హోటల్ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే వాహనాలు మాత్రమే వెళ్లాలని, తహసీల్దార్ కార్యాలయం నుంచి వచ్చే వాహనాలను జై భవాని హోటల్ వద్ద నుంచి వెంకటేశ్వర షాపింగ్ మాల్ వైపు నుంచి బస్టాండ్ వైపుకు వాహనాలు వెళ్లాల్సి ఉంటుందని ఎస్ఐ శ్రీకాంత్ వివరించారు. వాహన చోదకులు పోలీసులకు సహకరించి తమ ప్రయాణం ప్రశాంతంగా ముగిసేలా చొరవ తీసుకోవాలని సూచించారు.

## రంజోల్‌లో ప్రాజెక్టుల ప్రదర్శన అద్భుతం



రంజోల్ పాలిటెక్నిక్‌లో ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
పట్టణ శివారులోని రంజోల్ గ్రామంలోని సంగమేశ్వర పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం సృజన (ప్రాజెక్టు ఎగ్జిబిషన్) టెక్ ఫెస్ట్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గురువారం ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్, గజ్వేల్, నర్సాపూర్, జోగిపేట చేగుంట కళాశాలకు చెందిన మకానిక్ విభాగానికి చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొని ప్రదర్శించిన ప్రదర్శనలు అద్భుతమని చెప్పవచ్చు. ఒక్కో ప్రదర్శనను 5 మంది విద్యార్థులు పాల్గొని పరిశీలకుకులు యంత్రం పనితీరుపై వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమం ఉత్సాహ భరితంగా సాగింది. మెకానిక్ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రదర్శనలో జహీరాబాద్ విద్యార్థులు మలపర్పస్ సీవింగ్ యంత్రం, గజ్వేల్ విద్యార్థులు వైర్లెస్ మల్టి పర్పస్ అగ్రికల్చర్ రోబో, జోగిపేట విద్యార్థులు స్క్రాప్‌తో స్కూటర్ తయారీ, గోమారం విద్యార్థులు రోబోటిక్ ఆర్మ్‌లతో పాటు విద్యార్థులు పలు ప్రదర్శనలు ప్రదర్శించారు. తాము తయారు చేసిన ఆవిష్కరణలను వినియోగంలోకి తీసుకువస్తే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని విద్యార్థులు పరిశీలకులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను బీవీఆర్ఐటీ డీన్ కొమురయ్య, మెకానిక్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, మహీంద్రా కర్మాగారం అధికారులు మురళీక్రిష్ణ, మహేష్వర్‌రెడ్డిలు పరిశీలకులుగా వివరించారు. ప్రాజెక్టు ప్రదర్శనలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుకరించారు. జహీరాబాద్, గజ్వేల్ కళాశాలల విద్యార్థులను రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. జహీరాబాద్ విద్యార్థులు ప్రదర్శించిన మల్టిపర్పస్ సీవింగ్ యంత్రం ప్రథమ స్థానంలో, గజ్వేల్ విద్యార్థులు ప్రదర్శించిన వైర్లెస్ మల్టిపర్పస్ అగ్రికల్చర్ రోబో ప్రదర్శన ద్వితీయ స్థానంలో నిలిచాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.


## శ్రీ జగదంబమాత దేవాలయం వార్షికోత్సవం వేడుకలు


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
రామాయంపేట మండలం కాట్రియాల గ్రామపంచాయతీ పరిధిలో తండాలో శ్రీ జగదంబ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ జగదంబ మాత దేవాలయంలో మూడవ వార్షికోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంతంలో గణపతి పూజ, పుణ్యావచనం, అఖండ దీపారాధన, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో కాట్రియాల తండా భక్తులు, గుడి పూజారి రాజు మహారాజ్, బాల్య నాయక్, సర్దార్ నాయక్ పాల్గొన్నారు.

## బాక్కింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీకాంత్‌రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
ఈ నెల 19వ తారీఖున మహబూబాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో సంగారెడ్డి పట్టణానికి చెందిన కలాలి బాగన్న గౌడ్, నిర్మల దంపతుల కుమారుడు శ్రీకాంత్ గౌడ్ బంగారు పథకాన్ని అందుకున్నారు. ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు మహారాష్ట్రలోని అకోలాలో జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఇప్పటి వరకు శ్రీకాంత్ గౌడ్ జాతీయ స్థాయిలో మూడు స్వర్ణ పథకాలు సాధించి హర్యానా రాష్ట్రంలో జరిగిన ఖేలో ఇండియాకు ఎంపిక య్యాడన్నారు. ఈ సందర్భంగా కోచ్ ఆనంద్ భాస్కర్ శ్రీకాంత్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.


బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీకాంత్‌రెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

# సమయానికి రారు-సమయ పాలన పాటించరు

**పాపన్నపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
అంకిత భావంతో సమయసారణి పాటిస్తూ విధులు నిర్వహిస్తే ఏ రంగంలో అయిన ఉన్నతి సాధించడం తధ్యమని చెప్పవచ్చు. ఉన్నతికి ప్రభుత్వం, అధికారులు కృషి సల్పుతున్నా ఉపాధ్యాయులు విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని నామపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తమ ఇష్టారీతిగా విధులు హాజరవుతున్నారని విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పాఠశాల ఉదయం 9.35 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు నడవాల్సి ఉండగా గురువారం మధ్యాహ్నం 3.15 నిమిషాలకు పాఠశాలకు తాళం వేసుకుని ఉపాధ్యాయులు తమ గమ్యస్థానాలకు వెళ్లిపోయారు. సమయానికి ముందే పాఠశాలకు తాళం వేయడాన్ని ప్రాఠశాల ప్రధానోపాధ్యాయులు చారిని ఫోన్‌లో ప్రభాతవార్త వివరణ అడగ్గా తాను సెలవులో ఉన్నానన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులకు గాను ఒకరు విధుల్లో ఉండాల్సి ఉండగా సదరు ఉపాధ్యాయులు విద్యార్థులను ఇంటికి పంపేసి తాను సైతం మధ్యాహ్నమే ఇంటికి వెళ్లిపోయారు. విషయాన్ని ప్రభాతవార్త ఫోన్‌లో ఎంఈఓ నీలకంఠం దృష్టికి తీసుకుపోగా సదరు విషయంపై స్పందించలేకపోయారు. పాఠశాలకు ముందుగానే తాళం వేయడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంఈఓ నీలకంఠం పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సూచిస్తున్నారు.


సమయానికి ముందే నమపూర్ పాఠశాలను మూసేసిన దృశ్యం

# బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

**పటాన్‌చెరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కొండ్రంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు యువకులు జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్‌గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు నియోజకవర్గంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక సీట్లను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో ఎర్రవలి ప్రవీణ్, ఎర్రవల్లి బాలు, రొయ్యపల్లి రవి, కడని రాజేష్, తొర్రి సాయిలు, లక్ష్మీపతి గూడెం విజయ్, నాగారం యాదగిరి, కొండపురం నరేందర్ సాయి, టీ. నరేష్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ రవిందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మేదరి శంకరయ్య, సీనియర్ నాయకులు కోటేష్‌గౌడ్, వినోద్ యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రసిడెంట్ గంగురాజు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

# ఉప రాష్ట్రపతిని అవమానించడం సరికాదు : బిజెపి


నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 21.ప్రభాతవార్త:**
దేశ రాజధాని లోని రాజ్యసభలోఉప రాష్ట్రపతి జగ్ధీప్ ధనకర్ ను అవమానించడం సరికాదని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, మున్సిఫల్ కౌన్సిలర్ గోడ రాజెందర్, నర్సాపూర్ బిజెపి మండల అధ్యక్షులు నీలినాగెశ్ లు అన్నారు. గురవారం నర్సాపూర్ లో స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిండు రాజ్య సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ఉప రాష్ట్రపతి జగ్ధీప్ దనకర్‌ను అవమాన పర్చడం ఎంతవరకు సమంజమని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులై ఉండి ఉప రాష్ట్రపతిని అవమానించడం సిగ్గు చేటని అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈమేరకు దేశ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధనకర్ కు ఆయన క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిఎడల బిజెపి అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, మున్సిఫల్ కౌన్సిలర్ గోడ రాజెందర్, నర్సాపూర్ బిజెపి మండల అధ్యక్షులు నీలినాగెశ్ తో పాటు నర్సాపూర్ పట్టణ కార్యదర్శి బాలరాజు, కౌడిపల్లి మండల ప్రదాన కార్యదర్శి కుమార్ ,నర్సాపూర్ ఉపాధ్యక్షులు రాజు, యువమోర్చా రాజేశ్,సాయినాథ్, దుర్గాప్రసాద్ శ్రీకాంత్,నాగరాజు, వీరేశ్ వెంకటేశయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిదే విజయం : గురువారెడ్డి


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో ఉమ్మడి మెదక్ జిల్లా బిజెపి నేతలు

**గజ్వేల్ టౌన్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ నుండి బిజెపి విజయం సాధిస్తుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధరం గురువారెడ్డి అన్నారు. గురువారం కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకత్వాన్ని వ్యతిరేకించే వారికి, తమ అవసరాలకు పార్టీని వాడుకునే వారికి, పార్టీలు మారే వారికి మెదక్ పార్లమెంట్ టికెట్ కేటాయించవద్దని కోరారు. మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించి దేశం కోసం, ధర్మం కోసం, హిందుత్వం కోసం పాటుపడుతున్న ప్రధాని నరేంద్రమోడికి బహుమతిగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు ఆకుల రాజయ్య, వేణుమాధవ్, గిరీష్‌రెడ్డి, రామ్‌చరణ్‌యాదవ్, అమర్‌సింగ్, రఘువీర్‌రెడ్డి, బిక్షపతి, యాదగిరి, సహదేవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిగ్‌బాస్ విన్నర్ ప్రశాంత్ అరెస్ట్ బాధాకరం

### -ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కనకయ్య

**మర్కుక్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**
బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్‌ను అరెస్ట్ చేయడం బాధాకరమని ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మర్కుక్ మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిగ్‌బాస్-7 సీజన్ విన్నర్ ప్రశాంత్ ముదిరాజ్‌పై కావాలనే కేసులు పెట్టి అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు. దాడికి గల కారణాలను సేకరించి ప్రశాంత్‌ను విడుదల చేయాలని కోరారు. బిగ్‌బాస్‌లో ప్రశాంత్ విన్నర్ కావడాన్ని జీర్ణించుకోలేక కొంత మంది అలజడి సృష్టించి కేసు నమోదుకు కారణమయ్యారని ఆరోపించారు. దాడికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరించాలన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ ప్రవీణ్

**మర్కుక్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**
గ్రామాల్లో ప్రైవేట్ ఆసుపత్రి వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామంలో గురువారం మెడిసిటి ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా సర్పంచ్ ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు ప్రథమ చికిత్స నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడిసిటి వైద్యులు డాక్టర్ మహ్మద్, డాక్టర్ శ్రీవిక, డాక్టర్ శిరీష, సిస్టర్ అఖిల, మార్కెటింగ్ ఇంచార్జ్ బాబుగౌడ్, వైద్య సిబ్బంది బాలకృష్ణ, శేఖర్, బాబు, గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో మందులు అందజేస్తున్న సర్పంచ్ ప్రవీణ్

## నత్నాయపల్లిలో తాగునీటి కోసం గ్రామస్తుల ఇబ్బందులు


నత్నాయపల్లిలో తాగునీటి సమస్య నెలకొనగా డ్రమ్ముల్లో నీటిని నింపుకుంటున్న గ్రామ మహిళలు తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 21.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో తాగునీటి కోసం ఆ గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి గత నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ తాగునీరు రాకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. దీంతో గ్రామస్తులు తాగునీటి కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో చేతి పంపుల లేక వ్యవసాయ బోర్ బావులను ఆశ్రయిస్తు డ్రమ్‌లల్లో నీటిని నింపుకొని అవస్థలు పడుతున్నారు. అక్కడ కూడ మహిళలు నీటి కోసం గొడవలు పడుతున్నారు. గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు ఇన్ని అవస్థలు పడుతున్నా గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని మల్లేష్‌యాదవ్ తో పాటు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ఎన్నడు తాగునీటి ఇబకబందులు లేకుండె కాగా ప్రస్తుతం గ్రామంలో తాగునీటికి తిప్పలు తప్పడం లేదన్నారు. మిషన్ భగీరథ తాగునీటి సౌకర్యం కల్పించాలని వారు పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీరు సరాపరా అయితే మాకు ఈ సమస్యల తెలేత్తేది కాదని వారుంటున్నారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్. ఇతర ప్రభుత్వ అధికారులు స్పందించి నత్నాయపల్లి లో నెలకొన్న తాగు నీటి ఇబ్బందిని తొలిగించి గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని మల్లేష్‌యాదవ్ తో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## బాధిత కుటంబాలను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి


కాగజ్ మద్దూర్‌లో కుసంగి సాయమ్మ మృతి చెందగా ఆమె కుటుంభ సభ్యులను పరామర్శిస్తున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 21.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలంంలోని పలు గ్రామాల్లో ని బాధితుల కుటుంబాలను గురువారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్బంగా ఆవుల రాజిరెడ్డి మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామానికి చెందిన గుర్రాల మొగులయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు ఈ మేరకు ఆయన కుటుంభ సభ్యులను ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. అంతేగాకుండా మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన కుసంగి సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు ఆమె మృతదేహానికి ఆవుల రాజిరెడ్డి నివాళులర్పించి ఆ కుటంభ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేవారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్నివిదాలుగా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో రుస్తుంపేటలో కాంగ్రెస్ మండల అధ్యక్షుల గుర్రాల మల్లేషం, నాయకులు గుర్రాల అశోక్ లు పాల్గొనగా కాగజ్ మద్దూర్ లో ఆ గ్రామ సర్పంచ్ శివకుమార్, నాయకులు ఉదయ్‌కుమార్, హరీస్‌వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డీనింగ్ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ


భూమి పూజ చేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం చిన్న కంజర్ల గ్రామ పరిధిలోని యంపీయూపీఎస్ పాఠశాల ఆవరణలో మెడ్విన్ స్వచ్ఛంధ సంస్థ ఆధర్యంలో పార్కల్ హనిపిని ఇండియా వారి సహకారంతో డీనింగ్ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసుధన్‌రెడ్డి, సిడబ్ల్యూసీ వెంకటేష్, ఎస్.ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ జహంగీర్ ఖాన్, గ్రామ సర్పంచి నారాయణరెడ్డి, ఉప సర్పంచి రామ్ చంద్రరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మత బోధనలు చేస్తున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

### -విశ్వహిందూ పరిషత్ నాయకుల డిమాండ్

**పుల్కల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని బస్వాపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు క్రైస్తవ మత బోధనలు చేస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి హేప్సిబానును వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ ధర్మ ప్రసార్ కో-కన్వీనర్ మదురనేని సుభాష్ చందర్, సంగారెడ్డి జిల్లా కార్యాదర్శి ద్వారక రవి, దర్మప్రసార్ ప్రముఖ్ మేదరి దివాకర్, గోరక్ష ప్రముఖ్ ప్రభుగౌడ్‌లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వాహించారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సురేష్, శివ, అరవింద్, శ్రీకాంత్, బజరంగ్ ధ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌లో సృజన ఫెస్టివల్


ఉన్నాపూర్ పాలిటెక్నిక్‌లో సృజన ఫెస్టివల్‌ను జరుపుకుంటున్న దృశ్యం

**పుల్కల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
మండలంలోని శివంపేట ప్రభుత్వ జూనియర్ పాలిటెక్నిక్‌లో గురువారం సృజన టెక్ ఫెస్ట్ 2023లో భాగంగా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా యందు గల 6 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో గల సృజనాత్మకను, పరిశోధన శక్తిని వెలికితీయడానికి సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దిశానర్దేశానుసారం ప్రతి జిల్లాల నందు విద్యార్థుల సృజనను వెలికి తీయడానికై జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. శివంపేటలో జరిగిన జిల్లా స్థాయి పోటీలకు రిమోట్ కంట్రోల్ ఆఫ్ 3 ఫేస్ మెటర్, చార్జింగ్ ఆఫ్ ఎలక్ట్రికన వెహికల్, వైర్‌లెస్ చార్జింగ్, అంబులెన్స్ ట్రాకింగ్ సిస్టమ్, హైబ్రిడ్ ఎనర్జీ స్టారేజిసిస్టమ్, అబ్స్టాకిల్ డిటెక్షన్ సిస్టమ్ తదితర ప్రాడెక్ట్స్ పాల్గొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సింగూరు ప్రాజెక్టు ఎడిఈ యం సౌజన్యారెడ్డి, ప్రొఫెసర్ ఎన్ భూపాల్, బివిఆర్ఐటి నర్సాపూర్‌లు పాల్గొని విద్యార్థులను ప్రోత్సాహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యం నాగరాజు, శాఖాధిపతి జయచంద్ర, అద్యాపక బృంధం యం నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## బిగ్‌బాస్ షో నిర్వాహకులపై కేసులు పెట్టాలి

### -విలేఖరులతో సిపిఐ డిమాండ్


విలేఖరులతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
బాగ్బాస్ షోను నిషేదించాలని, నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిష్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ చేసింది. గురువారం సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఎ రహమాన్ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్ బిగ్బాస్ షో హాల్ నుంచి బయటకు వచ్చినప్పుడు జరిగిన హింసాత్మక ఘటన దారుణమైనదిగా రహమాన్ అభివర్ణిస్తూ ఇలాంటి ఘటనలు రాజోవు రోజుల్లో జరుగుతుందని గ్రహించి ముందస్తు జాగ్రత్తలో భాగంగా జాతీయ సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ హైద్రాబాద్ అప్పట్లో నగర పోలీస్ కమిషనర్‌గా విసి సజ్జనార్‌లను బిగ్బాస్ షోను నిషేదించాలని కలవడం జరిగిందని గుర్తు చేశారు. రెండు, మూడు రోజుల పాటు నారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టినట్లు వాపోయారు. కార్యక్రమంలో ఆదిత్య, అఫ్రోజ్, చిం గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 23న మండల పరిషత్ సమావేశం

**జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
ఈ నెల 23వ తారీఖున ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుమతి పేర్కొన్నారు. సమావేశానికి మండల సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. అధికారులు సమయ సారణిని పాటిస్తూ తమ శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో సమావేశానికి విధిగా హాజరు కావాలని సుమతి సూచించారు.

## కందిలో అనేమియా స్క్రీనింగ్ క్యాంప్

**కంది, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కందిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అనేమియా స్క్రినింగ్ శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అనేమియా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డిడబ్లుఓ సంధ్యారాణి, సిడిపిఓ చంద్రకళ, జిఈసిఓ మాధవి, కంది డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నాగజ్యోతి, కంది మెడికల్ అధికారి డాక్టర్ రమ మణి, డాక్టర్ సుధారాణి, కేంద్రం సమన్వయకర్త పల్వాఇ, కంది పిహెచ్‌సి సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ పంచాయతీలో గ్రామ సభ

**న్యాల్‌కల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం గ్రామ సభను నిర్వహించారు. సభలో ఓటర్ల లిస్టులో మార్పులు, చేర్పులు, 18 ఏండ్లు నిండిన వారు ఓటరు నమోదుపై సుదీర్ఘంగా చర్చించారు. ఓటరు నమోదును 18 ఏడ్లు నిండిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ దుర్గయ్య, పంచాయితీ కార్యదర్శి రోహిత్ కుల్‌కర్ణి, అంగన్‌వాడి బాధ్యులు, బిఎల్‌ఓలు పద్మ, అంజమ్మ తదిరులు పాల్గొన్నారు.


న్యాల్‌కల్ గ్రామ పంచాయితీలో గ్రామ సభను నిర్వహిస్తున్న దృశ్యం